17-05-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 230 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

# ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

**జయభేరి, హైదరాబాద్:**

ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్‌లోని నివాసంలో డిప్యూటీ సీఎంతో కలిసి ఇంధన శాఖ ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు. పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు (GCC), డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ యేడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు. గత యేడాది తో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. 2025,26 లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుంది. 2034..35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుంది. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకు వచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది. వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలి.రైల్వే లైన్లు, మెట్రో , ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలి. కొత్త గా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.

...మిగతాది 2 లో

# 2025లో భారత్ జీడీపీ వృద్ధి 6.3 శాతం అంచనా..




**భారత్ జీడీపీ 202425 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి సాధించనుందని సీఐఐ అధ్యక్షుడు సంజీవ్ పూరి తెలిపారు. భౌగోళిక రాజకీయ ఒడిదుడుకులు ఉన్నా భారత్ వీటిని అధిగమించగలదని చెప్పారు. వాణిజ్య అవరోధాలు పెరుగుతున్న ఈ తరుణంలో ద్వైపాక్షిక ఒప్పందాలు కొనసాగించడం..**

**జయభేరి, న్యూ డిల్లీ మే 16:**

భారత జీడీపీ 2025 సంవత్సరానికి గానూ 6.3 శాతం ఉండనుందని ఐక్యరాజ్యసమతి అంచనా వేస్తోంది. ఆర్థిక వృద్ధి తక్కువగా ఉంటుందని అంచనా వేసినప్పటికీ.. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలుస్తుందని ఐరాసా తెలిపింది. స్థిరమైన వినియోగం, ప్రభుత్వ వ్యయం మద్దతుగా దేశం పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది.

...మిగతాది 2 లో

# విద్యాభివృద్ధి సామాజీక బాధ్యత



**జయభేరి, సిద్దిపేట :**

జిల్లాలో విద్యాభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మెదక్ పార్లమెంట్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన దిశా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి పై సమీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి అనేది ఒక సామాజిక బాధ్యత అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

...మిగతాది 2 లో

# మెగా డీఎస్సీని ఆపడానికి వైసీపీ నేతలు కుట్రలు



■ మెగా డీఎస్సీ గడువు పొడిగింపుపై మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు..

**జయభేరి, అమరావతి, మే 16:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం మెగా డీఎస్సీ చర్చ నీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం ఏకంగా 16,347 ఉపాధ్యాయ కొలువుల జారీకి సంతకం చేసింది. అయితే ఆ తర్వాత తెరమీదకు వచ్చిన ఎస్సీ వర్గీకరణ కారణంగా వాయిదా పడగా.. గత నెల 20వ తేదీన డీఎస్సీకి నోటిఫికేషన్ జారీ చేసింది. అదే రోజు నుంచి దరఖాస్తు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 20 నుంచి మే 15 వరకు ఈ ప్రక్రియ కొనసాగింది. అయితే దాదాపు ఏడేళ్ల పోరాడం తర్వాత ఇంత పెద్ద మొత్తంలో తొలిసారి డీఎస్సీ నియామకాలు జరుగుతున్నాయని.. కనీసం నిరుద్యోగుల విన్నపాలను సర్కార్ ఏమాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దరఖాస్తు గడువు పొడిగించాలని, ప్రిపరేషన్‌కు సమయం ఇవ్వాలని వస్తున్న అభ్యర్థనలను కూటమి సర్కార్ పెడచెవిన పెడుతుంది. నిజానికి, మెగా డీఎస్సీ ప్రకటన చేసినప్పటి నుంచి నిరుద్యోగుల నుంచి ఇదే డిమాండ్ వినిపిస్తోంది. కానీ దీనిపై

...మిగతాది 2 లో




# అమల్లోకి రానున్న ఇందిరా జలసిరి పథకం

**జయభేరి, మహబూబ్ నగర్ మే 16 :**

రైతు భరోసాపై ఇటీవల శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా పోడు రైతులకు తీపి కబురు చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా పోడు పట్టాలు పొందిన 2.10 లక్షల మంది రైతులకు 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తద్వారా 6 లక్షల ఎకరాల మేర పోడు రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అందించనున్నారు. ఈ నెల 18న అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కోసం వచ్చే ఐదేళ్లలో (ఈ ఆర్థిక ఏడాది నుంచి 202930 వరకు) దాదాపు రూ.12,600 కోట్లను ఖర్చు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత సంవత్సరంలో సర్కార్ రూ.600 కోట్ల ను ఖర్చు చేయనుండగా, వచ్చే ఏడాది నుంచి

...మిగతాది 2 లో

# మూసీ హద్దుల నిర్ధారణపై హైడ్రా మేధోమధనం



■ నాలాల నెట్‌వర్క్‌పైనా నిపుణుల అభిప్రాయాల సేకరణ

**జయభేరి, హైదరాబాద్:**

కాలుష్యం, పర్యావరణ సమతుల్యత దెబ్బ తినడం.. ఇలా కారణాలేమైనా అసాధారణమైన వర్షాలకు నగరం అతలాకుతలం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వర్షా కాలం వరదముప్పు తప్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా మేధోమధనం చేసింది. "మూసీనది సరిహద్దు గుర్తింపు, ORR లోపల నాలా నెట్‌వర్క్స్‌తో పాటు వెడల్పుల నిర్ధారణ" అనే అంశంపై శుక్రవారం హైడ్రా సదస్సును నిర్వహించింది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టుతో ఎలాంటి సంబంధం హైడ్రాకు లేనప్పటికీ మూసీ ఆక్రమణలపై

...మిగతాది 2 లో

2 తెలంగాణ కళాకారుల పరిస్థితి ఏంటి...!?

2 కోరలు చాస్తోన్న కరోనా

3 రేషన్ బియ్యం అమ్ముకుంటే...

▶▶ మొదటిపేజీ తరువాయి

## జీడీపీ వృద్ధి 6.3 శాతం అంచనా..

ఐక్యరాజ్యసమితి ఓ కీలక నివేదికను విడుదల చేసింది. '2025 మధ్యలో ప్రపంచ ఆర్థిక పరిస్థితి అవకాశాలు' పేరిట ఈ రిపోర్ట్ వెలువడింది. '2025లో వృద్ధి అంచనాలను 6.3 శాతానికి తగ్గించినప్పటికీ, బలమైన ప్రైవేట్ వినియోగం, ప్రభుత్వ పెట్టుబడుల కారణంగా భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉంది' అని UN ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం పేర్కొంది. వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం, విధానపరమైన అనిశ్చితి నెలకొనడం లాంటి సమస్యలు తలెత్తడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకర పరిస్థితిలో ఉంది. ఇటీవల US సుంకాల రేటును పెంచడంతో.. ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి. ఇది గ్లోబల్ సప్లై చైన్‌ను దెబ్బ తీసింది. అలాగే ఆర్థిక సంక్షోభం ముప్పు వాటిల్లింది. రిపోర్ట్ ఓ అంచనా అయినప్పటికీ.. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందని.. దీనికి స్థిరమైన వినియోగం, ప్రభుత్వ వ్యయం మద్దతు ఇస్తోందని నివేదిక పేర్కొంది. 2024లో 7.1 శాతంగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ 2025లో 6.3 శాతం వృద్ధి చెందుతుందని అంచనా. 'యునైటెడ్ స్టేట్స్ సుంకాలు వస్తు ఎగుమతులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ప్రస్తుతం మినహాయింపు పొందిన రంగాలు – ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఎనర్జీ, రాగిగా ఉన్నాయి. ఇవి ఆర్థిక ప్రభావాన్ని పరిమితం చేయవచ్చు. అయితే ఈ మినహాయింపులు శాశ్వతంగా ఉండకపోవచ్చు' అని ఐరాస పేర్కొంది. 2025లో భారతదేశానికి 6.3 శాతం వృద్ధి అంచనా.. ఈ సంవత్సరం జనవరిలో ప్రచురించబడిన UN ప్రపంచ ఆర్థిక పరిస్థితి ప్రాస్పెక్ట్స్ 2025 (6.6 శాతం) కంటే కొంచెం తక్కువే అయినప్పటికీ.. 2026కి భారతదేశ GDP వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. భారతదేశంలో స్థిరమైన ఆర్థిక పరిస్థితుల మధ్య నిరుద్యోగం చాలావరకు స్థిరంగా కొనసాగుతోంది. భారతదేశంలో ద్రవ్యోల్బణం 2024లో 4.9 శాతం నుంచి 2025లో 4.3 శాతానికి తగ్గుతుందని కేంద్ర బ్యాంకు టార్గెట్ రేంజ్‌లోనే ఉంటుందని నివేదిక పేర్కొంది. తగ్గుతున్న ద్రవ్యోల్బణం దక్షిణాసియా ప్రాంతంలోని చాలా కేంద్ర బ్యాంకులు 2025లో ద్రవ్య సడలింపును ప్రారంభించడానికి లేదా కొనసాగించడానికి అనుమతించింది. ఫిబ్రవరి 2023 నుంచి తన పాలసీ రేటును 6.5 శాతం వద్ద స్థిరంగా ఉంచిన భారత రిజర్వ్ బ్యాంక్, ఫిబ్రవరి 2025లో తన సడలింపు సైకిల్ ప్రారంభించిందని నివేదిక పేర్కొంది. అదే సమయంలో, బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక ప్రభుత్వాలు IMF మద్దతు ఉన్న కార్యక్రమాల కింద ఆర్థిక ఏకీకరణ, ఆర్థిక సంస్కరణలను కొనసాగించాలని భావిస్తున్నాయి. ప్రపంచ GDP వృద్ధి ఇప్పుడు 2025లో కేవలం 2.4 శాతంగా అంచనా వేస్తుండగా.. ఇది 2024లో 2.9 శాతంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వృద్ధి 2025కి 2.4 శాతంగా, 2026కి 2.5 శాతంగా అంచనా వేసింది ఐరాస. ఇక అమెరికాలో వృద్ధి 2024లో 2.8 శాతం నుంచి 2025లో 1.6 శాతానికి గణనీయంగా తగ్గుతుందని అంచనా వేశారు. అధిక సుంకాలు, విధాన అనిశ్చితి ప్రైవేట్ పెట్టుబడి, వినియోగంపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. ఈ సంవత్సరం చైనా వృద్ధి 4.6 శాతానికి మందగించవచ్చని అంచనా. ఇది వినియోగదారుల సెంటిమెంట్‌ను, ఎగుమతి ఆధారిత తయారీలో అంతరాయాలు, కొనసాగుతున్న ఆస్తి రంగ సవాళ్లను ప్రతిబింబిస్తుంది. బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికాతో సహా అనేక ఇతర ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు కూడా వాణిజ్యం బలహీనపడటం, పెట్టుబడులు మందగించడం, వస్తువుల ధరలు తగ్గడం వల్ల వృద్ధి తగ్గుదలలను ఎదుర్కొంటున్నాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు, ఈ ఆర్థిక అనిశ్చిత ఉద్యోగాలను సృష్టించడం, పేదరికాన్ని తగ్గించడం, అసమానతలను పరిష్కరించే అవకాశాలను దెబ్బతీస్తుందని ఐరాస పేర్కొంది. 2024లో 4.5 శాతం నుంచి 2025లో 4.1 శాతానికి వృద్ధి మందగించవచ్చని అంచనా వేశారు.

## విద్యాభివృద్ధి సామాజీక బాధ్యత

విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాయని ప్రజలు ప్రజా ప్రతినిధులు అందరూ ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని జిల్లాల విద్యాభివృద్ధి కృషి చేయాలని అన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలతో ప్రజలు అధికంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికాలకు సూచించారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన క్యాటిల్ షెడ్స్ ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఎంపీ లాడ్స్ నుండి మంజూరు చేయించిన 44 పనులు త్వరగా పూర్తిచేసి వివరాలు అందించాలని అన్నారు. అలాగే 16, 17వ లోక్‌సభల ఎంపీ నిధుల ద్వారా మంజూరై పూర్తికాని పనులు మరియు నిధుల వివరాలను అందించాలని అన్నారు. తొగుట మండలంలో ఇరిగేషన్ కాలువల తవ్వకం వలన వచ్చిన మట్టి మరియు రాళ్ళను ప్రజల ఉపయోగం కోసం కొంత రుసుముతో ఇవ్వాలన్నారు. ఎంసాన్పల్లిలో రైతులకు వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జాతీయ రహదారి 765 డిజి పై 5 వెంటల్స్ తో ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నామని అలాగే లైబ్రరీ నుండి రంగదాంపల్లి ఊరు చివరి వరకు పిల్లర్స్ తో కూడిన ఫ్లై ఓవర్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. అలాగే సూర్యపేట సిరిసిల్ల రహదారిని దుద్దెడ నుండి రాజీవ్ రహదారి వెంట మనం చేపట్టి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా వెళ్లేలా ప్రణాళికలు వేయాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎలుకతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా ఓపెన్ డ్రైన్లపై మూతలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా రెండు వరసల మొక్కలు నాటాలని అన్నారు. దివ్యాంగుల ఉపకరణాలను పంపిణీ చేయడానికి ప్రత్యేక క్యాంపులు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కళాశాలల విద్యార్థులతో జూన్ రెండవ వారంలో సమావేశం నిర్వహించి కౌన్సిలింగ్ కల్పించాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పండ్లు, పువ్వులు, నిడనిచ్చే మొక్కలను ఈజీఎస్ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద మొత్తంలో నాటాలని అన్నారు. దుబ్బాకలో న్యాక్ వారి సహకారంతో ప్రజలు విదేశాలలో కూడా ఉపాధి పొందేలా ప్లంబింగ్, ఎలక్ట్రిషన్, మేషన్, ట్విట్టర్ తదితర కోర్సులలో ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని అన్నారు. హర్ ఘర్ సూర్య యోజన పథకం కింద దుద్దెడ గ్రామాన్ని తీసుకొని సోలార్ విద్యుత్ అందించాలని అన్నాడు. నిర్మాణం పూర్తయి పెండింగ్లో ఉన్న జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా లబ్ధిదారులకు అందించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించాలని అన్నారు. లూజ్ విద్యుత్ లైన్లను సరిచేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను బిగించాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ క్వాలిఫై లేని డాక్టర్లను కలిగి ఉంది పర్మిషన్ లేని ఆసుపత్రులను సీజ్ చేసి కేసులో నమోదు చేయాలని, అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ప్రైస్ చార్ట్ పెట్టాలని అన్నారు. జిల్లాలో వచ్చే సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా విద్యాభదన చేయాలని అన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ పై చదువులకు వెళ్లేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. మల్లన్న సాగర్ ఎఫెక్టెడ్ విలేజ్ తుక్కాపూర్ లో ఓ హెచ్ఎస్ఆర్ నిర్మించి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ త్వరగా లోన్ సాంక్షన్ అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి. ఎంఎల్సీలు సి. అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ హద్దుల నిర్ధారణపై..

హైడ్రాకు అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో.. అస్సలు ఆ నది సరిహద్దుల నిర్ధారణ ఎలా చేపట్టాలనే విషయమై చర్చించింది. చెరువుల ఎఫ్‌టీఎల్‌ను గుర్తించిన విధంగానే మూసీ నది ఎంఎఫ్ ఎల్ (మాగ్జిమమ్ ఫ్లడ్ లెవెల్)ను గుర్తించేందుకు గ్రామ, రెవెన్యూ రికార్డులను దృష్టిలో పెట్టుకుని సరిహద్దులు నిర్ధారించాలని కొంతమంది సూచించారు. మూసీ పరివాహక ప్రాంతం హైడ్రాలజీ నివేధికలు, ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను కూడా పరిశీలించి.. మూసీ హద్దులను నిర్ధారించి నిర్మాణాలు జరగకుండా చూడాలని పలువురు హైడ్రాకు సూచించారు. నగరంలో 1908, 1954, 2000, 2008 సంవత్సరాలలో కురిసిన భారీ వర్షాలు.. అప్పటి పరిణామాలను చర్చించి మూసీ నదీ పరీవాహకంలో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 940 ప్రాంతాల్లో కల్వర్టులున్నాయని.. అక్కడ చెత్త పేరుకుపోవడంతో వర్షపు నీరు సాధారణంగా వెళ్లడంలేదని పేర్కొన్నారు. పలు చోట్ల నాలాల లింకు కట్ అయ్యిందని.. దానిని పునరుద్ధరించాలన్నారు. కొన్ని చోట్ల కుంచించుకుపోయాయని.. అక్కడ నిర్మాణాలకు ఎలాంటి ముప్పు లేకుండానే కుదిరితే విస్తరణ లేదంటే మళ్లింపు చేయాలని పలువురు సూచించారు. నగర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినప్పుడు రహదారుల వెడల్పు విషయంలో ఎలాంటి ఆలోచన చేస్తున్నామో నాలాల నిర్మాణంలో కూడా అదే పాటించాలని పలువురు పేర్కొన్నారు. నాలాల తీరుతెన్నులపై సమగ్ర సర్వే చేసి సరైన ప్రణాళికలు సూచించాలని పలువురు పేర్కొన్నారు. రెవెన్యూ, సర్వే ఆఫ్ ఇండియా, ఇరిగేషన్, హైడ్రాలజీ, ఎస్ ఎన్‌డీపీ, ఎన్ ఆర్ ఎస్‌సీ, జీహెచ్ ఎంసీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పరేషన్‌తో పాటు.. అర్బన్ డెవలప్‌మెంట్‌లో భాగస్వామ్యం అవుతున్న పలు సంస్థలకు చెందిన నిపుణులు ఇందులో పాల్గన్నారు.

# తెలంగాణ కళాకారుల పరిస్థితి ఏంటి...!?

శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి నేటి వరకు కళలు సాహిత్యాల సంపద అజరామమైనది. పల్లె జానపదం నుంచి నగరం వరకు పాట ప్రస్థానం కష్టజీవి చెమట చుక్కల నుంచి రాలిన రాగాల సరాగాల సంపద.




**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ముందుండి నడిపింది పాట... తెలంగాణ ఉనికిని చరిత్రను ఇక్కడి పోరాట బిడ్డల ఆత్మస్థైర్యాన్ని ప్రాణ త్యాగాన్ని సాహిత్య రూపంలో అందించిన కవులు కళాకారులు ఎందరో ఉన్నారు. 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమంలో పాట ప్రస్థానం ఒక భాగం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 550 కళాకారులు ప్రగతి భవన్ లో కెసిఆర్ నుదేశిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రగతిని గొంతెత్తి పాడారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ సాంస్కృతిక శాఖ ఏర్పడిందే కానీ.. తెలంగాణ కళాకారుల వెతలు మాత్రం ఇప్పటికీ తీరడం లేదు. అసలు సాహిత్య సంపద కొదవలేని తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక శాఖలో ఇంకా గుర్తింపు పొందని కళాకారులు వేలమంది ఉన్నారు. రాష్ట్రంలో ఇద్దరు ముఖ్యమంత్రులు పరిపాలిస్తున్న ఇంతవరకు తెలంగాణ కళాకారుల జీవితాల్లో వాగ్దానలే కాని ఆచరణాత్మకంగా అభివృద్ధి చెందిన జీవితాలు కనిపించడం లేదు. కళలు అంటే ఒక జానపదమే కాదు ఒగ్గు కథ బాగోతం ఇలా సాహితీ సంస్కృతి సంపదను మూసుకు వస్తున్న ప్రతి ఒక్క కళాకారునికి దక్కాల్సిన గౌరవం ఇంకా దక్కడం లేదు. తెలంగాణ కళాకారులు రాష్ట్రం ఏర్పడ్డ దగ్గర నుంచి తమ జీవితాన్ని బాగు చేయండి బాబు అంటూ వారి గోస ను నాయకుల పాదాల ముందు పెట్టిన వారి గోస వినేవారు లేరు. తెలంగాణ సాంస్కృతిక శాఖలో కొంతమందికి బంగాళాలు కార్లు కావలసినంత డబ్బు ఇంకా ఒక్క అడుగు ముందుకు వేస్తే శాసనసభలో సీట్లు...? వారే నా కళాకారులు? వారిని అభివృద్ధి పరిస్తే తెలంగాణ కళాకారులను మొత్తం అభివృద్ధి జరిగినట్టేనా? సాంస్కృతిక రంగం సంక్షోభంలో పడిపోయి తెలంగాణ కళాకారుల కోసం శాసనసభలో ఎవరైనా వినిపించారా? రవీంద్రభారతిలో ఒక ప్రత్యేకమైన శాఖను ఏర్పాటు చేసిన జానపద వృత్తి కళాకారులకు ఆదివాసి గిరిజన కళలకు ఇంకా చోటు దక్కడం లేదు. నిజానికి ఇలాంటి కళల కు దక్కాల్సిన అవార్డులు రివార్డులు కూడా అందడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇక భాష సంస్కృతి సంస్థలతో సమావేశాలు ఎన్ని చేసినా ఏకాభిప్రాయానికి ఇంతవరకైతే రాలేకపోయాయి!? తెలంగాణ రాష్ట్రంలో దగాపడ్డ కళాకారులకు సరైన గుర్తింపు కూడా అవకాశం కూడా ఇంకా ప్రశ్నార్థకంగానే మారుతుంది!? ఎంతోమంది కళాకారులు సంగీతానికి సంబంధించి సాహిత్యానికి సంబంధించి గిరిజన సాంస్కృతిక కళలకు సంబంధించి ఎంతోమంది కళాకారులు రవీంద్ర భారతి మెట్లమీద పడిగాపులు కాస్తున్నారు. మా కళలను గుర్తించండి మా కళారూపాలను వెలికి తీయండి అంటూ తమ ఆవేదనను కనీసం పట్టించుకోండి అంటూ ప్రాధేయపడుతున్నారు.

నిజానికి సంగీతం సాహిత్యం సామాజిక విప్లవానికి జీవం పోస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నిత్యం రవీంద్ర భారతిలో ఎన్నో కళా సాహిత్య పీఠికలు నాటికలు నిత్యం రవీంద్రభారతిలో ఆడుతూ ఉండేవి. ఎంతోమంది అభిమానులు ప్రేక్షకులు సంగీత కళ పిపాసులు పాలన యంత్రాంగం మొత్తం అక్కడ ఓ పండగ వాతావరణంలా ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పరచుకున్న తర్వాత తెలుగు భాషను సంరక్షించుకునేంత వీలు లేకుండా నాయకులందరూ తమ తమ రాజకీయ ప్రయోజనాల కోసమే పరుగులు పెడుతున్న వైనం మనం ఇప్పుడు చూస్తున్నాం. తెలంగాణ రాజకీయ నాయకుల్లో ప్రభుత్వంలో జవాబుదారీ తను లేక కళాకారుల పట్ల కనీసం దయ కరుణ ప్రేమ ఏవి కనపడకుండా వారిని అనాధలుగా మిగిలిస్తున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు వెతలతో కొట్టుమిట్టాడుతున్నారు.

**నిజానికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కొన్ని ప్రకటనలు తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టింది. అయితే కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకున్న కాంగ్రెస్ తెలంగాణ లో అధికారం కోసం ఏడ పెడ వాగ్దానాలు ఇచ్చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఉచిత గ్యాస్ ఉచిత కరెంటు ఇలా పింఛను ఒంటరి మహిళలకు పింఛను ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందించారు మంచిదే.. కానీ తెలంగాణ కళాకారులను మాత్రం రెండు ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర పాలసీని అవలంబిస్తూ ఇక్కడ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన విధంగానే మరి తెలంగాణ ఉద్యమంలో ప్రథమ పాత్ర పోషించి తెలంగాణ చరిత్రను తమ సాహిత్యంలో తమ గళాల్లో వినిపించిన కళాకారుల బతుకులు ఇంకా మారడం లేదు. పాటలు రాస్తూ పాడుతూ తెలంగాణ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ బ్రతుకును కొనసాగిస్తున్నారే కానీ రాష్ట్రం వచ్చిన తరువాత కళాకారుల్లో కాస్త బ్రతుకు మెరుగుపడుతుంది అని అనుకున్నారు కానీ అది కొంతమందికే సాధ్యమైంది. వందల వేల మంది కళాకారులు ఇంకా అనాధలు గానే మిగిలిపోయి బ్రతుకును కొనసాగిస్తున్నారు.**



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

ఇక అధికారం కోసం తమ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల కోసం ప్రతి కళాకారునికి 5000 రూపాయల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చింది. కనీసం కళాకారులకు సరైన గౌరవం ఇస్తూ వారిని గుర్తించి వారికి ఇస్తామన్న ఆర్థిక సహాయాన్ని ఇంతవరకు ప్రభుత్వం దృష్టి సారించలేదు. కళాకారులు తెలంగాణ సంపద అని కొనియాడిన కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి జానపదానికి ఆ జానపదాన్ని మోసుకొచ్చే కళాకారులకు పాలకుల సానుభూతి కూడా దొరకడం లేదు. అందుకే తెలంగాణలో ఉన్న కళాకారులు మళ్లీ తమ కళాలను గలాలను వినిపించేలా సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణలో సినిమా జానపద సకల కలల జాయింట్ యాక్షన్ కమిటీలు 16 సంఘాలతో ఏర్పడిన సమస్యలు చర్చించిన ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన కనీసం ప్రభుత్వాన్ని ఒక్క చిన్న స్పందన కూడా లేదు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల కళాకారులు డబ్బు చేతబట్టి దండోరా వేయాలన్న సంసిద్ధతతో కదం తొక్కుతున్నారు. నాడు కాలికి గజ్జ కట్టి భుజాన కండువా వేసుకొని ఎనక ముందు చూస్తావ్ ఏంది రాజిగ ఓరి రాజిగా.. ఎత్తుకు తెలంగాణ జెండా రాజిగా ఓరి రాజిగా అంటూ కదం తొక్కిన పాట ఆనాటి పాలకుల మెడలు వంచి కోటలు కూల్చేసింది. తెలంగాణ అంటేనే పోరాటానికి పురిటి గడ్డ అన్న నానుడిని మరొకసారి రుజువు చేస్తూ తెలంగాణ రాష్ట్రం పోరాటాల వల్లనే ఆటపాటల రూపంలో ఢిల్లీ మెడలు ఉంచి గల్లీకి రప్పించింది అన్న పాట ఉధృత రూపాన్ని తెలంగాణ యావత్తు కళాకారులకు చేయూతన అందించారు. అదే కళాకారులు మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తమ గోదును తమ బతుకు వెతలను చెబుతూ మరొక్కసారి గజ్జ కట్టి గలం విప్పి ఈ ప్రభుత్వాలపై తెలంగాణ కళాకారుల పట్ల వివక్షతను చాటేలా సన్నద్ధమవుతున్నారు.

పాట కున్న ప్రస్థానం గొప్పది పాటకు ఉన్న వేగం అత్యంత ప్రమాదకరమైనది. పాట నైజం యుద్ధాన్ని కూడా చేయిస్తుంది. పాట ప్రజల మనసుల్లోకి వెళితే అధికారం కూడా కూలిపోతుంది.. అదే పాట తిరగబడితే చావును కూడా పరిచయం చేస్తుంది. అందుకే పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న రాజకీయ వాదులు నాయకులు ప్రభుత్వాలు ఒకసారి తెలంగాణ రాష్ట్రంలో 550 కళాకారులే కాదు ఇంకా వేల మంది కళాకారులు అర్హత కలిగిన అనుభవం కలిగిన కళాకారులు అన్యాయం అయిపోయారనే వివక్ష గురయ్యారని వాస్తవ సత్యాలు ఇకనైనా ప్రభుత్వం గుర్తించాలి.. లేదంటే రాబోయే తెలంగాణలో మరొకసారి పాట ప్రస్థానం కదం తొక్కితే అధికారం కోట మేడలు పేక మేడల్లా కూలిపోయే ప్రమాదము లేకపోలేదు..

## వైసీపీ నేతలు కుట్రలు

ఏపీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. ఈ క్రమంలో 90 రోజుల పాటు డీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి సమయం కావాలని వస్తున్న అభ్యర్థనలపై మంత్రి లోకేష్ స్పందించారు. మెగా డీఎస్సీని ఆపడానికి వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. కొంత మంది ప్రిపరేషన్‌కు సమయం పెంచాలని కోరుతున్న మాట వాస్తవమేనని అంగీకరించారు. అయితే సిలబస్‌ను డిసెంబర్ నెలలోనే ఇచ్చేసామని, అప్పటి నుంచి చూస్తే దాదాపు ఇప్పటి వరకు గడువు ఏడు నెలలు పూర్తయిందని అన్నారు. దీనిని బట్టి చూస్తే ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పొడిగింపు లేనట్లేనని స్పష్టమైంది. అలాగే జూన్ 6వ తేదీ నుంచి పరీక్షలు యథాతథంగా జరగబోతున్నట్లు మంత్రి లోకేష్ వ్యాఖ్యలు తేల్చేశాయి. దీంతో గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్న అభ్యర్థులకు నిరాశ ఎదురైంది. ఉన్న సమయంలోనే సిలబస్ ఎలా పూర్తి చేయాలో తెలియక ఒత్తిడికి గురవుతున్నారు.

కాగా గురువారం అనంతపురం జిల్లాకు వచ్చిన మంత్రి లోకేష్.. గుత్తి సమీపంలోని రామరాజుపల్లెలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఇదే సందర్భంలో డీఎస్సీ 2025పై మంత్రి లోకేష్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

భవిష్యత్తు లో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి. ఫ్యూచర్ సిటీ లో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలి. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు. హై టెన్షన్ లైన్ల ను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలి. సెక్రటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలి. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అన్నారు.

## ఇందిరా జలసిరి పథకం

నాలుగేళ్ల పాటు రూ.3వేల కోట్ల చొప్పున పోడు పట్టాలు పొందిన రైతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం అమలుకు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులను ప్రభుత్వం వినియోగించనుందని సమాచారం. రాష్ట్రంలోని పోడు పట్టాల రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ స్కీమ్ అమలు చేయాలని భావిస్తోంది. పోడు పట్టాలు పొందిన రైతులకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు అనుమతులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఈ స్కీమ్ ద్వారా పోడు పట్టాలు పొందిన రైతుల భూముల్లో బోర్లు వేయడం, వాటికి సోలార్ పంపు సెట్లు అందించడం లాంటి మరెన్నో మౌలిక సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది. పోడు రైతులకు ఎలాంటి ఖర్చులు లేకుండా, ప్రభుత్వమే ఆ ఖర్చులను భరించనుంది.

గిరిజనులపై ఎలాంటి బారాన్ని మోపడం లేదని అధికారులు తెలిపారు. మండలాల వారీగా మే 25వ తేదీ వరకు అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించాలి. జూన్ 10 వరకు క్షేత్ర స్థాయిలో పరిశీలనతో పాటు భూగర్భ జలాల సర్వే, ఇతర అంచనాలు సిద్ధం చేయాలి. జిల్లాస్థాయిలో మే 30 నాటికి సర్వే, ఇతర పనులకు టెండర్లు సైతం ఖరారు చేయాలి. జూన్ 25 నాటికి ఎంపిక చేసిన ప్రాంతాల్లో పనులు అప్పగించాలి. జూన్ 26 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు పోడు భూముల అభివృద్ధి, బోరుబావుల ఏర్పాటు, సోలార్ పంపు సెట్ల ఏర్పాటు, లాంటి మౌలిక సదుపాయాలు కల్పించి.. ఉద్యాన పంటల పనులు చేసి, యూనిట్ల వినియోగపత్రాలను సమర్పించాలని ప్లాన్ చేశారు.

# కోరలు చాస్తోన్న కరోనా



- ఆయా దేశాల్లో అప్రమత్త మైన ఆరోగ్య శాఖ అధికారులు
- హాంకాంగ, సింగపూర్ దేశాల్లో గణనీయంగా పెరుగుతున్న కేసులు

**✍ జయభేరి, న్యూ ఢిల్లీ మే 16:**

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి ఇప్పుడు మళ్లీ కోరలు చాస్తోంది. ఆసియాలోని రెండు దేశాల్లో భారీగా కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఆరోగ్య శాఖ అధికారులు హై అలర్ట్ అయ్యారు.ఆసియా దేశాల్లో కరోనా కేసుల్లో భారీ పెరుగుదల నమోదైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్ , సింగపూర్ దేశాల్లో కేసులు గణనీయంగా పెరుగుతున్నట్లు వెల్లడించారు. హాంకాంగ్‌లో వైరస్ వ్యాప్తి అధికంగా ఉందని స్థానిక అధికారి ఒకరు హెచ్చరించారు. ఇటీవల శాంపిల్స్‌లో అనేకం పాజిటివ్‌గా తేలాయని తెలిపారు. ఈ ఏడాది ఈ స్థాయిలో కరోనా పాజిటివ్‌గా తేలడం ఇదే తొలిసారని అన్నారు. మే 3తో ముగిసిన వారంలో 31 కొవిడ్ మరణాలు నమోదైనట్లు చెప్పారు. ఈ ఏడాది ఇదే గరిష్ఠ సంఖ్య అని కూడా తెలిపారు. రెండేళ్ల నాటి కొవిడ్ ఇన్ఫెక్షన్ దశతో పోలిస్తే కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ పరీక్షల్లో వైరల్ లోడ్ పెరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు.అటు సింగపూర్ కూడా కొవిడ్ కేసుల పెరుగుదలతో అలర్ట్ అయింది. దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో కొవిడ్ కేసుల సంఖ్యపై సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ.. నివేదికను విడుదల చేసింది. మే 3వ తేదీ నాటికి అంచనా వేసిన కేసుల సంఖ్య కంటే 28 శాతం పెరిగి పాజిటివ్ కేసుల సంఖ్య 14,200కు చేరుకున్నట్లు తెలుస్తోంది. నిత్యం ఆస్పత్రిలో చేరే వారి సంఖ్య కూడా దాదాపు 30 శాతం పెరిగినట్లు సమాచారం. థాయ్‌లాండ్, చైనా దేశాల్లోనూ కొవిడ్ కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నట్లు తెలుస్తోంది.జనాభాలో తగ్గుతున్న ఇమ్యూనిటీ కారణంగా కేసుల సంఖ్య పెరుగుతూ ఉండొచ్చని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. కేసుల పెరుగుదలతో ఆయా దేశాల అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రద్దీ ప్రాంతాలకు దూరంగా ఉండాలని, మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని సూచించారు.

# రేషన్ బియ్యం అమ్ముకుంటే... కష్టాలే



**జయభేరి, అదిలాబాద్, మే 16 :**

ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా.. కొందరు లబ్ధిదారులు, డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. దొడ్డు బియ్యం పంపిణీలో మొదలైన ఈ అక్రమాలు.. సన్న బియ్యం పంపిణీలోనూ కొనసాగుతున్నాయి. లబ్ధిదారులు బియ్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారు. అధికారులు అక్రమాలకు పాల్పడిన లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేస్తున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. పేద ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి దీనిని సూర్యాపేట జిల్లాలో ఉగాది పర్వదినాన ప్రారంభించారు. దీని ద్వారా ఎంతో మంది పేదలు సంతోషంగా ఉన్నారు.దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇవ్వడంతో.. తమకు ఆర్థికంగా కూడా ఎంతో భరోసా కల్పిస్తున్నట్లు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో కొందరు మాత్రం అక్రమాలకు పాల్పడుతూ బియ్యాన్ని అమ్మేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మొదట్లో సరఫరా చేసిన దొడ్డు బియ్యంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఈ అవకతవకలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. అయినప్పటికీ.. అక్రమార్కుల తీరు మాత్రం మారలేదు. వారు ఇప్పటికీ అడ్డదారులు వెతుక్కుంటూ, తమ పని కానిచ్చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం ప్రతి నెల రేషన్ డీలర్లకు సకాలంలో బియ్యం సరఫరా చేస్తుంది. అయితే.. బియ్యం అవసరం లేని లబ్ధిదారులు, రేషన్ డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. బియ్యం వద్దనుకునే లబ్ధిదారులు డీలర్లతో ముందుగానే ఒక అవగాహనకు వస్తారు. లబ్ధిదారులు దుకాణానికి వెళ్ళిన వెంటనే.. డీలర్ వారికి బియ్యం కావాలా, డబ్బులు కావాలా అని అడిగి, ఏదో ఒకటి గుట్టుచప్పుడు కాకుండా సర్దుబాటు చేస్తారు. కొందరు లబ్ధిదారులు బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్ర వేసి డబ్బులు తీసుకుంటున్నారు.దొడ్డు బియ్యం తరహాలోనే సన్న బియ్యంలో కూడా అక్రమాలు కొనసాగుతున్నాయి. సన్న బియ్యం రుచిగా లేవని కొందరు, దొడ్డు బియ్యం తింటేనే కడుపు నిండుతుందని నమ్మే శ్రామికులు వాటిని దళారులకు కిలోకు రూ. 2530 చొప్పున అమ్ముకుంటున్నారు. ఈ పరిస్థితి చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ అక్రమాలలో డీలర్ల తప్పు ఎంత ఉందో, లబ్ధిదారుల ప్రమేయం కూడా అంతే స్థాయిలో ఉందని చెప్పవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వాటిలోని లోపాలు, పర్యవసానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తే ఇలాంటి అక్రమాలను నివారించవచ్చు.మంచిర్యాల జిల్లా, తాండూరు మండలంలోని అచ్చలాపూర్‌లో.. అధికారులు 11 మంది లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేశారు. వీరు దళారులకు బియ్యం విక్రయించినట్లు గుర్తించారు. ప్రస్తుత పరిస్థితుల్లో.. రేషన్ కార్డు ఒక ముఖ్యమైన పత్రంగా పరిగణించబడుతోంది. అనేక సంక్షేమ పథకాలకు ఇది ప్రామాణికంగా ఉపయోగపడుతుంది. అలాంటిది రద్దు అయితే.. లబ్ధిదారులు అనేక పథకాలు కోల్పోవాల్సి వస్తుంది. కళ్యాణలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ళు, పింఛన్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రం..ఇతర ముఖ్యమైన పత్రాల కోసం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.కాబట్టి, లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని నిర్మల్ జిల్లా ఇన్చార్జి డిఎస్ఓ కోమల్ రెడ్డి హెచ్చరించారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు తమ కుటుంబ సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగించాలని, లబ్ధిదారులు బియ్యం విక్రయిస్తే వారి రేషన్ కార్డులను రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



## మూల నక్షత్ర విశేష పూజలు

**జయభేరి, వర్గల్, మే 16 :**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకరణ, చండీ హోమం, లక్ష పుష్పార్చన తదితర ఘనంగా నిర్వహించారు. కాగా మూలా నక్షత్ర మహోత్సవం సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## నీటి కొరత లేకుండా చేసిన బీజేపీ నాయకుడు




**జయభేరి, వర్గల్, మే 16 :**

వర్గల్ మండల్ దండుపల్లి గ్రామపంచాయతీలో చిన్న దండుపల్లి గ్రామంలో నీటి కొరత ఉండడంతో చాలా ఇబ్బందికరంగా మారడం జరిగింది. ఈ నిటి సమస్యను బిజెపి నాయకుడు జంగం యాదగిరి తన సొంత డబ్బులతో నూతన మోటార్ సేట్టు ఇప్పించడం జరిగింది. నీటి కొరత తీర్చినందుకు జంగం యాదగిరికి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది ఇందులో బిజెపి నాయకులు వేలూరి జగన్ చింతల ఆంజనేయులు బొర్రా సంజీవ జంగం కృష్ణ జంగం నర్సింలు పాల్గొనడం జరిగింది.



# మైనర్ బాలిక ఆత్మహత్యాయత్నం

- ప్రేమ పేరుతో అక్కాచెల్లెళ్లను బ్లాక్ మెయిల్

**జయభేరి, మేడ్చల్ :**

ఘట్కేసర్లో దారుణం జరిగింది. ప్రేమ పేరు తో మైనర్ బాలికను ట్రాప్ చేయాడంతో బాధితురాలు ఆత్మహత్య యత్నాని కి పాల్పడింది. స్థానికంగా వుంటే అవినాష్ రెడ్డి, అక్క చెల్లెలను ప్రేమ పేరుతో బ్లాక్ మెయిల్ కు పాల్పడ్డాడు. ఇంస్టాగ్రామ్ లో పరిచయమై ఫొటోలు, వీడియోలు దిగాడు. చివరకు తనకు ప్రియురాలి చెల్లెలు తనకు కావాలంటూ అక్కను అవినాష్ బ్లాక్ మెయిల్ చేసాడు. ఫోటోలు వీడియోలు చూపించి బెదిరింపులకు పాల్పడ్డాడు, ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకొని వస్తే ఫోటోలు, వీడియోలు డిలీట్ చేస్తానని చెప్పాడు. తప్పని సరి పరిస్థితిలో అక్క తీసుకెళ్లి ఇచ్చింది. చివరకు ప్రియురాలితో చెల్లెను తీసుక రమ్మని చెప్పడంతో ఏం చేయాలో తెలియక మైనర్ బాలిక ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. మైనర్ల తండ్రి తిరుమల రెడ్డి పిర్యాదు తో కేసు నమోదు చేసిన ఘట్కేసర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నార్కోటిక్ డాగ్స్ తో పోలీసులు విస్తృతంగా తనిఖీలు

- గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు
- గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**జయభేరి, గజ్వేల్, మే 16 :**



గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆవరణ, సంగాపూర్ రోడ్డు, ఇందిరాపార్క్ చౌరస్తా, తూప్రాన్ రోడ్, హోటల్స్ పాన్ షాప్స్ శివారు ప్రాంతంలో నార్కోటిక్ డాగ్స్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ మేడమ్ గ ఆదేశానుసారం పట్టణ శివారు ప్రాంతంలో ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.
గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నాలేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జాలే నరసింహారెడ్డి



**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలంలోని గాగిల్లాపురం గ్రామానికీ చెందిన ఎలిజాల ఎల్లమ్మ సత్యనారాయణ గార్ల కుమారుడు (రమేష్ అశ్వినీ) ల వివాహామహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు PACS చైర్మన్. ఈ కార్యక్రమంలో ఇప్ప తిరుపతి రెడ్డి, తిరుపతయ్య, అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో బొడ్డు గోపాల్ గౌడ్ కి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్, పులి రాజు గౌడ్, బొడ్డు మల్లేష్ గౌడ్, గుండాల వెంకట్ యాదవ్, భాను, కడారి మల్లేష్ యాదవ్, తొంగర్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# దిశ కమిటీ సభ్యులుగా నత్తి శివ

**జయభేరి, గజ్వేల్, మే 16 :**



జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) సభ్యులుగా గజ్వేల్ మున్సిపాలిటీ ముట్రాజుపల్లికి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు నత్తి శివకుమార్ నియమితులైనారు. ఈ కమిటీలో సభ్యులుగా నియామకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది అని తెలిపారు. సామాజిక సేవ భావనతో నా ప్రయాణం ప్రారంభమై, రాజకీయ కార్యకర్తగా గ్రామీణ ప్రజల గొంతుకను అధికార యంత్రాంగానికి వినిపించే పర్యవేక్షణలో భాగమైన ఈ కమిటీకి ఎంపిక కావడం గర్వంగా ఉంది అని తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలోని బృందంలో పనిచేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసి నన్ను విశ్వసించిన పెద్దలు గౌరవ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావ్ కి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అని చెప్పారు. ప్రజల సమస్యలపై స్పందించి, అధికారులతో సమన్వయం చేసి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.

# రోడ్లపై ధాన్యం పోసి ప్రమాదంకు కారణం ఐతే కేసు నమోదు..!

- సాధ్యమైనంత వరకు రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు
- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు



**జయభేరి, గజ్వేల్, మే 16 :**

రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు, మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. కొంతమంది గాయాలపాలు అవుతున్నారు, బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని ఇన్స్పెక్టర్ సైదా సూచించారు.

## ఉప్పల్ కురుమ భవన భూమిపూజలో కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**



కురుమ కుల సోదరుల ఆత్మగౌరవ ప్రతీకగా... చిరస్థాయిలో నిలిచిపోయేలా ఉప్పల్ కురుమ సంఘం భవనానికి శంకుస్థాపన చేయటం జరిగింది. సుమారు 450 ఏండ్ల చరిత్ర గల ఉప్పల్ బీరప్ప స్వామి దేవాలయం బీరప్పగడ్డలో కొత్త భవనం నిర్మాణంకు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి, కురుమ సంఘం నాయకులు కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం కురుమ, క్యామ మల్లేష్ కురుమ, గొరిగే రమేష్ కురుమ, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గొరిగే మల్లేష్ కురుమ, రేవు కృష్ణ కురుమ, పెద్ద మల్లేష్ కురుమ, కొల్లు బాల్రాజ్ కురుమ, ఎల్లు గుట్ట దేవాలయం చైర్మన్ జన్ని రఘు కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ, బర్ల కృష్ణ కురుమ, గొరిగి ఐలయ్య కురుమ, ఉప్పల్ కురుమ సంఘం షల్బోజి కర్రె శ్రీనివాస్ కురుమ, శాఖ పెంటయ్య కురుమ, ఎర్ర శ్రీనివాస్ కురుమ, మహిళా అధ్యక్షురాలు సోము బాలమణి కురుమ, బండారి మంజుల, కెమిడి ఇంద్ర, యూత్ అధ్యక్షులు ముత్యం, రాకేష్ కురుమ పాల్గొన్నారు.

## ఆర్ టిఐ కమీషనర్ను సన్మానించిన గ్రామస్తులు




**జయభేరి, తుర్కపల్లి, మే 16 :**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బొరెడ్డి అయోధ్య రెడ్డి సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన సందర్భంగా తుర్కపల్లి గ్రామస్తులు శుక్రవారం ఆయనను హైదరాబాదులో సమాచార భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వభారత్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ దశరథ గౌడ్, పల్లె పహాడ్ మాజీ సోక్కుల మోహన్ రెడ్డి ,కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, నాయకులు పసుల వెంకటేశం, ముక్తార్ పాషా, సీనియర్ జర్నలిస్టు పెండెం రవి, పాల్గొన్నారు.



# మురుగునీరు కలవకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

■ GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**జయభేరి, ఎల్బీనగర్ :**

మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా నిన్న రాత్రి కురిసిన వర్షానికి మన్సూరాబాద్ పెద్ద చెరువు పర్యవేక్షణలో భాగంగా మురుగునీరు కలవడం పరిశీలించి ఇట్టి విషయాన్ని GHMC, HMWS&SB అధికారులకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. 7 సంవత్సరాల క్రితం చింతలకుంట అండర్పాస్ రోడ్డులో వర్షపు నీరు నిల్వకుండా ప్రత్యేకంగా SNR అపార్ట్మెంట్ రోడ్డు మార్గం నుండి పెద్ద చెరువులోకి వర్షపు నీటి పైప్ లైన్ వేయడం జరిగిందని అట్టి పైప్ లైన్ కు సివరేజ్ లైన్లు కలపడం జరిగిందని అన్నారు. ఇట్టి విషయం పై GHMC, HMWS&SB అధికారుల సమన్వయంతో పూర్తిస్థాయిలో పర్యవేక్షించి అట్టివారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మన్సూరాబాద్ పెద్ద చెరువు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత కాలనీల సభ్యులు శేఖర్ రెడ్డి, వేమన్ రెడ్డి, జైపాల్ రెడ్డి & బిజెపి నాయకులు మొరిశెట్టి సంతోష్, కవితా రెడ్డి పాల్గొన్నారు.


# ట్రైన్ కిందపడిన మృత్యుంజయుడు



**జయభేరి, షాద్ నగర్ :**

షాద్ నగర్ నియోజకవర్గం తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ లో ఓ పరిశ్రమలో పని చేసే కార్మికుడు బుధవారం సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి వెళ్ళేందుకు స్టేషన్ లో రైల్వే లైను దాటుతుండగా నిలిచి ఉన్న గూడ్స్ ట్రైన్ అకస్మాత్తుగా ముందుకు కదలడంతో రైల్వే లైన్ పై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పడుకొనిపోయాడు. గూడ్స్ ట్రైన్ వ్యాగన్ల తోపాటు ఇంజన్ కూడా వెళ్లిపోగా మృత్యుంజయుడుగా ప్రాణాలతో బయట పడ్డాడు.. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ గా మారింది.

# బీర్ బాటిల్ లో సిల్వర్ పేపర్



**జయభేరి, మేడ్చల్:**

పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధి అన్నోజి గూడ లోనీ ఎస్వీడీ వైన్స్ లో బీర్ బాటిల్ లో సిల్వర్ పేపర్ దర్శనం ఇచ్చింది. మండుతున్న ఎండలకు చల్లని బీర్ తాగుదామని వైన్స్ కు వచ్చి బీర్ తీసుకున్న మందు బాబు , బీర్ తీసుకున్న సమయంలో గమనించకుండా బీర్ తీసుకొని తాగెందు కు వెళ్ళాడు. తాగుదాం అనుకున్న సమయంలో బీర్ లో సిల్వర్ పేపర్ రావడంతో ఆశ నిరాశ అయింది. మీడియా ముందుకు వచ్చేందుకు నిరాకరించిన మందు బాబు. తన తండ్రికి తెలియకుండా బీర్ తాగుదాం అని ఆశపడితే ఆశ నిరాశ అయింది.

# హుజూరాబాద్ లో దొంగ హల్ చల్...

■ ఇంట్లో చొరబడి గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లిన దొంగ



**జయభేరి, హుజురాబాద్:**

దొంగకు చెప్పే లాభం అంటారు, అచ్చం అలానే జరిగింది కరీంనగర్ జిల్లా హుజరాబాద్ లో ఓ చోరీ జరిగింది. ద్ కాకతీయ కాలనీ లో రమేష్ ఇంట్లోకి ఓ వ్యక్తి చొరబడ్డాడు. ఇంట్లో ఏమి దొరకనట్లుంది. చివరకు గ్యాస్ సిలిండర్ ను ఎత్తుకెళ్లాడు. గోడ దూకి గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లిన వ్యక్తి విజువల్స్ సిసి కెమెరాలో రికార్డు అయింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సిసి ఫుటెజ్ ఆధారంగా చిల్లర దొంగను పట్టుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# ఘట్కేసర్ గట్టు మైసమ్మ ఆలయంలో చోరీ

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గట్టు మైసమ్మ ఆలయంలో తాళాలు పగలగొట్టి హుండీ ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న చెట్ల పొదల్లో రెండు హుండీ లు పడేశారు , మొత్తం 6 హుండీలను దోచుకెళ్లారు. రెండు నెలలుగా ఆలయ ఆరు హుండీలు లెక్కించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

# డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమం

■ వరల్డ్ ఇంటర్నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా కాలనీ సభ్యులతో కలిసి అవగాహన కార్యక్రమం

■ GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**జయభేరి, ఎల్బీనగర్ :**

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో వరల్డ్ ఇంటర్నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా ఆరోగ్య శాఖ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద నుండి అవగాహన ర్యాలీతో పాటు డెంగ్యూ నివారణకు చంద్రపురి కాలనీ కమిటీ హాల్ లో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. ముందుగా డివిజన్ ప్రజలందరికీ అంతర్జాతీయ డెంగ్యూ డే శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, హోవనంచి (source reduction) పద్ధతులు పాటించడం ద్వారానే డెంగ్యూ దోమల ఉత్పత్తిని నియంత్రించవచ్చు అని సూచించారు. ప్రజలందరూ ప్రతి శనివారం 'డ్రై డే'గా పాటించి, కూలర్లలో, ప్లాస్టిక్ బాటిల్స్లో, పాత డబ్బాల్లో నిల్వ నీటిని తొలగించాలి. పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకుంటేనే మనం డెంగ్యూ వంటి వ్యాధులను నియంత్రించగలం అని తెలిపారు. వివిధ కాలనీ వాసులు ప్రత్యక్ష చర్చల ద్వారా డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు. డెంగ్యూ అనేది ఒక తీవ్రమైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా 'ఏడిస్ ఈజిప్టి' అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమలు ఎక్కువగా మన ఇళ్లలో నిల్వ నీటి ప్రాంతాల్లో వృద్ధి చెందుతాయి. అందుకే మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అవగాహన తెలిపారు. మన నగరాన్ని డెంగ్యూ రహితంగా మార్చడం మనందరి బాధ్యత. GHMC తరపున నుండి ప్రతిరోజు వివిధ కాలనీలో మేము మబ్బు ప్రదేశాల్లో Fogging, Larvicide స్ప్రేలు చేస్తున్నాం. కానీ ప్రజల సహకారం లేకుండా దీన్ని పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదు కాబట్టి, ప్రతి ఒక్కరూ హోవనంచి పద్ధతులు పాటించాలి, వారి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని అందువలన దోమల నివారణతో పాటు డెంగ్యూ వ్యాధిని అరికట్టగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు మాధవ్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, ఎంటమాలజీ సిబ్బంది మరయు చంద్రపురి కాలనీ, సూర్యోదయం నగర్ కాలనీ, సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, వేమారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన సదస్సు ర్యాలీ

**జయభేరి, పరవాడ:**

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు ర్యాలీ జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు దోమల ద్వారా మలేరియా ఫైలేరియా డెంగీ చికెన్ గున్యా మెదడు వాపు జికా వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఇంటి పరిసరాలలో సాధారణంగా అనాఫిలీస్, క్యూలెక్స్, ఏడీస్, ఆర్మీజరీస్ అనే దోమలు పెరుగుతాయని డెంగ్యూ అనేది వైరల్ జ్వరము ఏడీస్ అనే దోమకాటు వలన వ్యాపిస్తున్నాయని అన్నారు.




డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకరమైన వ్యాధి ఈ దోమ ద్వారా డెంగ్యూ వ్యాప్తి చెందుతుందని తలనొప్పి కంటి వెనుక భాగంలో నొప్పి కండరాల నొప్పులు జుట్టు ఊడిపోవడం చర్మము పై గుండ్రటి ఎర్రని మచ్చలు మొదలగునవి డెంగ్యూ లక్షణాల్లో ముఖ్యమైనవి అన్నారు. డెంగ్యూ వ్యాధి రాకుండా దోమ తెరలు కట్టుకోవడం వలన పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిలవ లేకుండా చూసుకోవడం వలన డెంగ్యూ వ్యాధి చాలా వరకు అరికట్టవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. జయశ్రీ కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. ఎస్. ఎస్ సాయిరాం పి. హెచ్. ఎన్.జానకిరామన్,ఆప్తాల్మిక్ ఆఫీసర్ వెంకటరావు, స్టాఫ్ నర్స్ చైతన్య, ఫార్మసిస్ట్ విజయ కుమారి, ఎల్. టి అన్నపూర్ణేశ్వరి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేస్తున్న అడ్వకెట్

■ గజ్వేల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు

**జయభేరి, గజ్వేల్, మే 16 :**

విద్యతోనే మన జీవితం ఉన్నతంగా మార్చుకోవచ్చు అన్న పూలె ,అంబెద్కర్ ఆశయాన్ని నిజం చేయడానికి విద్యకు పెద్ద పీటలు వేస్తున్న టి రాజు ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంధాలయల ఏర్పాటుతో పాటు,తన ఇంటిలోనే గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసి వివిధ పోటీ పరీక్షలకు సన్నిద్ధం అవుతున్న నిరుపేద నిరుద్యోగులకు పుస్తకాలు, వసతులు ఏర్పాటు చేస్తున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపిన గజ్వేల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు నిజమైన అంబేద్కర్ ఆశయ సాధకుడు టి రాజు. విద్యకు పెద్ద పీట వేద్దాం, మన భావి భారత యువతరానికి మంచి జీవితాన్ని అందుకోవకడానికి మార్గం చూపిద్దాం. విద్యనే మన భవిష్యత్తు, మన దేశ భవిష్యత్తు స్వర్ణమయం చేస్తుందని మనం గుర్తిద్దాం అన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ లో జరిగిన నియోజకవర్గ సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలతో కష్టపడి పండించిన పంట నీటి పాలు అవుతూ రైతుల ఆవేదన చెందుతున్నారని ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు మరింత వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందని అన్నారు.



మోడీ నమ్మిన బంటు ఆదానీకి ప్రభుత్వ రంగ సంస్థలను దోచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. విపక్ష పార్టీల నాయకులపై సిబిఐ, ఈడి లను ప్రయోగిస్తున్న మోడీ ప్రభుత్వం ఆదానీపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు అండగా నిలిచి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.
ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేప సుదర్శన్ రెడ్డి, తూము బుచ్చిరెడ్డి ,ఎస్ కనకాచారి, పోలే వెంకటయ్య ,Md మైనుద్దీన్,ఉప్పునూతల వెంకటయ్య, కే జయ రాములు, బి అచ్చయ్య పాండురంగారెడ్డి, ఎస్ వెంకటేశ్వర్లు,జె వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు సమావేశానికి నూనె వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

# ఇక సిటీలో ట్రాఫిక్ కష్టాలు నిల్


**జయభేరి, హైదరాబాద్, మే 16:**

హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు హెచ్ఎండీఏ భారీ ప్రణాళికలు రచిస్తోంది. 20 వేల కోట్ల రూపాయల నిధులను సమీకరించేందుకు బాండ్లు, రుణాల మార్గాన్ని ఎంచుకుంది. కొత్త రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో నగర రూపురేఖలు మారనున్నాయి. రాబడి మార్గాలను అన్వేషిస్తూ, గత అమ్మకాల అనుభవంతో మరిన్ని నిధులు సేకరించేందుకు హెచ్ఎండీఏ సిద్ధమవుతోంది. ఈ ప్రయత్నాలు నగర భవిష్యత్తును ఎలా మారుస్తాయో చూడాలి. హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధుల వేట ప్రారంభించిన హెచ్ఎండీఏ రూ.20,000 కోట్లను బాండ్లు, రుణాల రూపంలో సేకరించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిధులను ప్రధానంగా ఎలివేటెడ్ కారిడార్లు, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ల నిర్మాణానికి వినియోగించనుంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి ఆర్ఆర్ఆర్ వరకు కొత్త రహదారుల ప్రాజెక్టులు ఇప్పటికే ప్రణాళికలో ఉన్నాయి. ఈ లక్ష్య సాధన కోసం 'ట్రస్టు కాపిటల్' అనే మర్చంట్ బ్యాంకును సలహాదారుగా నియమించారు.
హెచ్ఎండీఏ ప్రధాన ఆదాయ మూలాలుగా ప్లానింగ్ విభాగం నుంచి వచ్చే రెవెన్యూ, లేఅవుట్ల అమ్మకాలు, టోల్ చార్జీలు ఉన్నాయి. ప్లానింగ్ విభాగం నుంచి సుమారు రూ.1,500 కోట్లు వస్తుండగా.. ఇది త్వరలో రూ.2,000 కోట్లను అధిగమించే అవకాశముంది. ప్రత్యేక ఎస్క్రో ఖాతాలో రూ.500 కోట్లు చూపించగలిగితే.. అదనంగా రూ.5,000 కోట్ల రుణం తీసుకునే అవకాశం ఉంది.అంతేకాదు.. గతంలో కోకాపేట, బుద్వేల్, మోకిల్లా తదితర ప్రాంతాల్లో జరిగిన లేఅవుట్ల అమ్మకాల ద్వారా రూ.13,000 కోట్లకు పైగా ఆదాయం వచ్చిన అనుభవంతో, ఇప్పుడు మరోసారి ఆ స్థాయిలో రికార్డు ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఓఆర్ఆర్ టోల్ వసూళ్లతో పాటు సికింద్రాబాద్-శామీర్పేట ఎలివేటెడ్ కారిడార్, ఫ్యూచర్ సిటీ-ఆమన్గల్ రోడ్డుపై టోల్ వసూలు చేయాలని ప్రణాళిక వేస్తోంది.
ఈ ఆదాయాల ఆధారంగా భవిష్యత్ బాండ్లు విడుదల చేయాలని హెచ్ఎండీఏ భావిస్తోంది. ఓఆర్ఆర్ చుట్టూ ఎంఎంటీఎస్ ట్రైన్లు తెలంగాణలో రహదారుల విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయి. కొత్త రహదారుల ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న రహదారులను కూడా విస్తరిస్తున్నారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (RRR) ప్రాజెక్టు తెలంగాణకు ఒక గేమ్ఛేంజర్గా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40 కి.మీ దూరంలో ఈ రీజినల్ రింగ్ రోడ్డును ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మిస్తున్నారు.

# ఇప్పటి నుంచే పక్కా ప్లాన్..

**జయభేరి, విజయవాడ, మే 16:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికి పైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్ ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు.మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.



# వీరమల్లు ఆగమనానికి రంగం సిద్ధం

ఈ ఏడాది విడుదల కానున్న భారీ పాన్ ఇండియా సినిమాల్లో 'హరిహర వీరమల్లు' ఒకటి. అగ్ర హీరో పవన్‌కల్యాణ్ నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. జూన్ 12న సినిమా విడుదలకానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, రెండు పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయని మేకర్స్ చెబుతున్నారు. త్వరలోనే ఈ సినిమాలోని మూడో గీతం కూడా విడుదల కానున్నదని, అలాగే.. ట్రైలర్‌ని కూడా విడుదల చేస్తామని, సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చేలా ట్రైలర్ ఉండబోతున్నదని వారు తెలిపారు. వెండితెరపై మును పెన్నడూ చూడని అద్భుతాన్ని ప్రేక్షకులకు అందించాలనే దృక్పథంతో దర్శకుడు ఎ.ఎం.జ్యోతికృష్ణ అవిశ్రాంతంగా ఈ సినిమా కోసం శ్రమిస్తున్నారని చిత్ర నిర్మాత ఎ.దయాకర్‌రావు తెలిపారు. పవన్‌కల్యాణ్ కెరీర్‌లో తొలిసారి జానపద వీరుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుగా బాబీ డియోల్ కనిపించనున్నారు. నిధి అగర్వాల్ ఇందులో కథానాయిక. అనుపమ్‌ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, సమర్పణ: ఎ.ఎం.రత్నం, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.

# హిట్ కాంబినేషన్ రిపీట్?



అగ్ర హీరో చిరంజీవి కథానాయకుడిగా దర్శకుడు కె.ఎస్.రవీంద్ర(బాబీ) తెరకెక్కించిన 'వాల్తేరు వీరయ్య' చిత్రం ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. తాజా సమాచారం మేరకు మళ్లీ ఈ కాంబినేషన్ రిపీట్ అవ్వబోతున్నదని తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన కథ కూడా లాక్ అయ్యిందట. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' షూటింగ్‌ని పూర్తి చేసేపనిలో ఉన్నారు.
ఆ తర్వాత అనిల్ రావిపూడి సెట్‌లోకి మెగాస్టార్ ఎంటరవుతారు. ఈ రెండు సినిమాల తర్వాత బాబీ సినిమా మొదలవుతుందని తెలుస్తున్నది. కన్నడ స్టార్ హీరో యష్ హీరోగా 'టాక్సిక్' చిత్రాన్ని నిర్మిస్తున్న ప్రఖ్యాత కన్నడ నిర్మాణ సంస్థ కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనున్నది.



# కట్ చేస్తే..

2008లో జన్నత్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. అదే ఏడాది దక్షిణాదిలోకి అడుగుపెట్టింది. తెలుగుతో పాటు హిందీలోనూ నటించినా సోనాల్ అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ ఊహించిన స్థాయిలో స్టార్ డమ్ సంపాదించుకోలేకపోయింది. తెలుగులో బాలయ్యతో ఏకంగా మూడు సినిమాల్లో నటించింది. తెలుగులో రెయిన్ బో సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు.. లెజెండ్, షేర్, రూలర్, డిక్టేటర్, ది ఘోస్ట్, ఎఫ్ 2 వంటి చిత్రాల్లో టించింది. అయితే ఇందులో లెజెండ్, ఎఫ్ 2 చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయి. ఈ రెండు సినిమాలతో సోనాల్ కు మంచి గుర్తింపు వచ్చింది. కానీ ఆ తర్వాత తెలుగులో ఆఫర్స్ మాత్రం రాలేదు. కొన్నాళ్లు సైలెంట్ అయిన సోనాల్.. సమర్థో నా కుచ్ తో సమర్థో, బద్తమీజ్, కుచ్ నహీ వంటి మ్యూజిక్ వీడియోలలో కనిపించింది. గ్లామర్ పరంగా మెప్పించినా సోనాల్ కు సరైన ఆఫర్స్ రాలేదు. చాలా కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న సోనాల్.. ఇటీవల ఐపీఎల్ క్రికెట్ స్టేడియంలో సందడి చేసింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్ ఫోటోలతో సందడి చేస్తుంది.

# 'రామాయణ'లో కాజల్ అగర్వాల్!

నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. నితీష్ తివారి 'రామాయణం' మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రం రూపొందనుంది.



# మెగా ఫ్యామిలీ అందరితో తమిళ దర్శకుడు భారీ ప్రాజెక్ట్



మెగా ఫ్యామిలీ నుండి వచ్చిన హీరోలందరిని కలిపితే ఓ క్రికెట్ జట్టు తయారవుతుంది. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చిన స్టార్స్ ఆ తర్వాత తమ సత్తా చాటుకుంటూ స్టార్స్‌గా మారుతున్నారు. అయితే మెగా హీరోలందరు కలిసి ఓ సినిమా చేస్తే బాగుండు అనే ఆలోచన అభిమానుల మదిలో ఉంటుంది. కాని అంత పెద్ద బాధ్యతని ఏ దర్శకుడు తీసుకునే రిస్క్ చేయలేదు. ఇప్పుడు మెగా ఫ్యామిలీ సినిమాకు తమిళ టాప్ డైరెక్టర్ దర్శకత్వం వహించనున్నట్టు సమాచారం. ఆ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్, రామ్ చరణ్, సాయి ధరమ్ తేజ్, వరుణ్ తేజ్, మెగా నాగబాబు, నిహారిక.. ఇలా మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే ఫ్రేంలో కనిపించేలా ప్లాన్ చేస్తున్నారట. ఇదే జరిగితే మాత్రం మెగా ఫ్యాన్స్ ఆనందానికి అవధులు అనేవి ఉండవనే చెప్పాలి. అయితే మెగా ఫ్యామిలీ గ్రాండ్ ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహించబోయేది తమిళ్ టాప్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ అన్న టాక్ గట్టిగా వినిపిస్తుంది. విక్రమ్, లియో లాంటి బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన ఈ తమిళ స్టార్ డైరెక్టర్ ఇప్పుడు మెగా కాంపౌండ్‌కి ఓ పవర్‌ఫుల్ యాక్షన్ యూనివర్స్ ప్లాన్ చేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ని ఎవరు నిర్మిస్తారనే చర్చ నడుస్తుంది. ఈ భారీ మెగా ప్రాజెక్ట్‌కి ఇప్పటికే మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద నిర్మాణ సంస్థలు బడ్జెట్ పరంగా అడ్వాన్స్ కూడా ఇచ్చేశాయని అంటున్నారు.
నిజంగా ఇది జరిగితే ఇక అద్భుతం అనే చెప్పాలి. ఇండియన్ సినిమా హిస్టరీలోనే ఓ భారీ మల్టీ స్టారర్ మూవీ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌కి టైటిల్, స్క్రిప్ట్, మ్యూజిక్ డైరెక్టర్ ఎవరనేది అంతా సీక్రెట్‌గానే ఉంచారట. కానీ ఈ ఏడాది చివర్లో అఫిషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. అయితే ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ వలన గతంలో ఒప్పుకున్న ప్రాజెక్టులని పూర్తి చేసేందుకు చాలా టైం తీసుకుంటున్నాడు. మరి ఇప్పుడు లోకేష్ కనగరాజ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com